# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు.

**గిరిజన బాలల భవిష్యత్తుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరం జిల్లా కలెక్టర్ విజయ్ క్రిష్ణన్.**

**నాతవరం, పెన్ సత్తా, ఆగస్టు 09:** నాతవరం మండలం, రామన్నపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాల బాలుర ప్రాంగణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ్ క్రిష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ అడవితల్లి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన బాలికలు, స్థానిక ప్రజలు ప్రదర్శించిన సాంప్రదాయ థింసా నృత్య ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ విజయ్ క్రిష్ణన్ ఉత్సాహంగా పాల్గొని వారిని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాటు వైద్యం వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివాహాల కారణంగా కలిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు అందరినీ ఆలోచింపజేశాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలికలకు చిన్న వయసులో వివాహాలు చేయకుండా ఉన్నత విద్య అందించాలని కోరారు. పిల్లలు ఏ రంగంపై ఆసక్తి చూపుతున్నారో గుర్తించి, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. తాను కూడా సివిల్స్ పరీక్షల్లో రెండుసార్లు విఫలమైనప్పటికీ, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మూడోసారి విజయం సాధించి ఐఏఎస్‌లో ఉత్తమ స్థానం సాధించానని కలెక్టర్ గుర్తు చేశారు. పిల్లల పై నమ్మకం ఉంచి, వారి అభిరుచులకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. అనంతరం రామన్నపాలెం పాఠశాలలో గిరిజనులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో వివిజి రాంజీ పథకం కింద మొక్కలు నాటారు.


ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. మంగవేణి, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం తహసీల్దార్ చందన రేఖ, ఇన్‌చార్జి ఎంపీడీవో పి. పార్థసారథి, గిరిజన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**ధర్మవరం,ఆగస్టు 09 (పెన్ సత్తా)**పట్టణంలో కేతిరెడ్డి కాలని(ఎల్4), వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్టి సెల్‌దిరాష్ట్ర సంయుక్త కార్యదర్శిదిదేవరకొండ రమేష్ ఆధ్వర్యంలో" (ఎరుకుల)కుటుంబాలు వారు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం,కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదుపరి దేవరకొండ రమేష్ మాట్లాడుతూ,ఆదివాసీయులు(గిరిజనులు)అడవులలో పుట్టి పెరిగి, పులులు-సింహాల మధ్య పెరిగి ఎంతో"ధైర్య వంతులని నేడు ప్రపంచంలో కళాకారుల కళాత్మకతకుజీవం (ప్రాణం)పోసిందేఆదివాసి గిరిజనులని,కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి భవిష్యత్తును చెప్పిన వంశమని కొనియాడారు.ఈ కార్యక్రమంలొ దేవరకొండ లక్ష్మీ నరసింహులు,సాకే లక్ష్మీనారాయణ,దేవరకొండ ప్రేమ్ కుమార్,సాకే గంగాధర్,దేవరకొండ కుళ్లాయప్ప,సాకే పెద్దన్న,కుమార్,గుజ్జల ముత్యాలు, దేవరకొండ ప్రత్యుష,దేవరకొండ రాధమ్మ,సాకే ఉమాదేవి,గుజ్జల గంగమ్మ,దేవరకొండ కుమారి,సాకే రత్నమ్మ,సాకే ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి రైల్వే గేట్ నిర్మించాలని ఎంపీకి వినతిపత్రం

**పెన్ సత్తా, ఆగస్టు 09:** ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రాంనగర్ పెద్దపల్లి రైల్వే గేట్ ఫ్లైఓవర్ నిర్మించాలని పరిష్కారం చూపించాలని శాశ్వత పరిష్కారం చూపించాలని ఎంపీ సీఎం రమేష్ మరియు శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ని ఆదివారం ప్రజలందరూ కలిసి వినతిపత్రం అందజేశారు త్వరలో అండర్పాస్ బ్రిడ్జి లేదా ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి ప్రజలు నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని రెండు నెలల్లో టెండర్లు వేయిస్తామని రైల్వే స్టేషన్ అభివృద్ధి పరుస్తామని ఎలమంచి నియోజక వర్గం ప్రజలు కావలసిన రైళ్లను అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరారు శ్రీనివాసరావు లంక ఉదయ్ కుమార్ శ్రీమంతుల శ్రీనివాస్ రావు, నాగేష్,రాంనగర్ పెద్దపల్లి ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఎంపీ సీఎం రమేష్ చేతుల మీదుగా భారీ త్రాగు నీటి ప్రాజెక్టు ప్రారంభం

**అనకాపల్లి జిల్లాపెన్ సత్తా, ఆగస్టు 09:**
ఎలమంచిలి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్ ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కూటమినాయకులు..
రూ.128 కోట్ల భారీ తాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన,
ఎలమంచిలి
గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యలమంచిలి నందు అదనపు తరగతుల భవన నిర్మాణమునకు భూమిపూజ
అంచనా విలువ రూ.1కోటి,
ఎలమంచిలి మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరా అందించేందుకు సుమారు రూ.128 కోట్ల వ్యయంతో నిర్మించనున్న భారీ తాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎంపీ సీఎం రమేష్, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.
కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాలను ఆవిష్కరించిన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబు.
మెగా తాగునీటి ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
గత ప్రభుత్వ హయాంలో ఎలమంచిలి నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాల అభివృద్ధిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.
కొండకర్ల ఆవను ఫారెస్ట్‌గా అభివృద్ధి చేశామని, అచ్యుతాపురం--అనకాపల్లి రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.
ఎలమంచిలి నియోజకవర్గంలో
జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కొళాయిలు అందించడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు.
ఎలమంచిలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానానికి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
తనను ఎమ్మెల్యేగా . గెలిపించిన ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలకు సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
గత వైసీపీ పాలనలో అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారని, ప్రజల తీర్పు స్పష్టంగా ఉందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పీ చంద్రశేఖర్, జనసేన పార్టీ,ఎంపీపీ రాజాన సూర్యచంద్ర శేషగిరిరావు బోద్ధపు శ్రీను, గుర్రాల శేఖర్,కార్యకర్తలు పతివాడ గణేష్, ఊ టకూటి రమేష్ నాయుడు, కొటార్ శ్రీనివాస్ మాస్టర్, లంక ఉదయ్, భోజ జయరాం, కొటారి బాబ్జి, కొటారి నరేష్, పళ్ళ సత్యనారాయణ, , లాలం నాయుడు, జనసేన వీర మహిళ కర్రి ఝాన్సీ,గొర్రెల నానాజీ, పప్పు ఈశ్వరరావు, రాజాన సత్యనారాయణ, కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## 13న వైయస్ జగన్ పర్యటన విజయవంతం చేయాలి

**జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**కర్నూలు పెన్ సత్తా, ఆగస్టు 09: :** కర్నూలు నగరంలోని వైయస్‌ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి నివాసంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 13న మాజీ ముఖ్యమంత్రి, వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.
సమావేశంలో ఎమ్మెల్సీ తలసిల రాఘురామ్, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శ్రీదేవి, గంగుల నాని, మాజీ మేయర్ బి.వై. రామయ్య, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయమనోహరి, నియోజకవర్గ ఇన్‌చార్జులు దారా సుధీర్, కోట్ల హర్ష, సతీష్, ప్రదీప్‌రెడ్డి, సిటీ అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.
కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న వైయస్ జగన్ పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించేందుకు అవసరమైన కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని చెప్పారు. డీఎస్సీ అవకతవకలను నిరసిస్తూ నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, ఎమ్మెల్యేలపై రెడ్‌బుక్ పేరుతో అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని కాటసాని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా వైయస్‌ఆర్‌సీపీ న్యాయపోరాటం కొనసాగిస్తుందని, అక్రమ కేసులు, దౌర్జన్యాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెబుతామని అన్నారు. 13న జరిగే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బొండా ఉమా తీరు మార్చుకోకుంటే ప్రజా ఉద్యమం తప్పదు

**తిరుపతి: పెన్ సత్తా, ఆగస్టు 09:** ప్రజల నుంచి గౌరవం పొందేలా కాకుండా అహంకారంతో బెదిరింపులతో ఎమ్మెల్యే బొండా ఉమా దూషణలకు దిగితే సహించబోమని, తీరు మార్చుకోకుండా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తప్పదని మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి హెచ్చరించారు. ఒక ప్రజాప్రతినిధిగా హుందాగా వ్యవహరించాల్సింది పోయి, బ్రాహ్మణ, వైశ్య సామాజిక వర్గాలను కించపరచడమే కాకుండా తొడలు కొట్టడం, మీసాలు మెలేసి వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో ఆమోద యోగ్యం కాదని ఆయన హితవు పలికారు. తిరుపతిలో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సుమారు 47 వేల ఓట్లు కావాలి కానీ, అదే సామాజిక వర్గానికి గౌరవం ఇవ్వాలన్న సంస్కారం ఎమ్మెల్యే బొండా ఉమాకు లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బ్రాహ్మణులు, వైశ్యులు సహా ఏ సామాజిక వర్గాన్నీ లెక్కచేయనట్టుగా బొండా ఉమా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బొండా ఉమా వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను పార్టీ అధిష్ఠానం ప్రోత్సహిస్తే, ఆ పార్టీకి మరింత అప్రతిష్ఠ తప్పదని హెచ్చరించారు. పదవులు రావాలన్న ఆశతో నాయకులను మెప్పించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రజల పట్ల గౌరవంతో వ్యవహరించినప్పుడే నిజమైన గౌరవం లభిస్తుందని సూచించారు. మాజీ ఎమ్మెల్యే, బ్రాహ్మణ సామాజిక వర్గ నేత మల్లాది విష్ణుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆయనపై వ్యక్తిగత దూషణలు, బెదిరింపులను సహించేది లేదని స్పష్టం చేశారు.

### బ్రాహ్మణ సంక్షేమాన్ని అటుకెక్కించిన కూటమి ప్రభుత్వం - మల్లాది విష్ణు

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు చేసిన 'గరుడ' పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం గత రెండేళ్లుగా పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేసారు. మరణించిన వారి కుటుంబాలకు అంత్యక్రియల కోసం అందించే రూ.10 వేల సాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వంశపారంపర్య అర్చకత్వం, తక్కువ ఆదాయం కలిగిన దేవాలయాలను అర్చకులకు అప్పగించడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని మల్లాది డిమాండ్ చేసారు.
తిరుమల తిరుపతి దేవస్థానంలో వేద పారాయణ పోస్టులు, పారితోషికాలు, సంభావనలను పెంచడంతో పాటు సుమారు 700 కొత్త పోస్టులను భర్తీ చేయాలని గతంలో నిర్ణయించినప్పటికీ, వాటి నియామక ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తి చేయలేదని విమర్శించారు. వేద పండితులు, వేద పురుషులను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, టీటీడీకి ఉందని గుర్తు చేసారు. వేద విజ్ఞాన పరిషత్‌కు సంబంధించిన సదాశివమూర్తి వంటి వేద పండితుల విషయంలో ప్రభుత్వం, టీటీడీ చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉందని, వేదాలను అధ్యయనం చేసిన బ్రాహ్మణ పండితులను గౌరవించాల్సింది పోయి అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.

### వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

రాబోయే వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టో లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పొందుపరుస్తామని మల్లాది విష్ణు వెల్లడించారు. వివాహాలు, ఉపనయనాలు, అంత్యక్రియలు తదితర కార్యక్రమాలకు ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించేలా స్పష్టమైన విధానాన్ని రూపొందిస్తామని స్పష్టం చేసారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను గుర్తు చేస్తూ, వాటిని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించకపోవడం దురదృష్టకరమన్నారు. హిందూ ధర్మం, దేవాలయాలు, పవిత్ర క్షేత్రాలను కాపాడతామని చెప్పే ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులపై పోలీసులతో అణచివేత చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, విజయవాడలో నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజల సమస్యలపై శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో టెంట్‌ను తొలగించడం, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం నిరంకుశత్వాన్ని తలపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వం తన వైఖరిని పునరాలోచించుకోవాలని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల గొంతుకగా వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

